తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
11 మే 2026
పేజీలు : 08
Follow :



# ప్రతి ధాన్యపు గింజను కొంటాం

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**తాలు-చెత్త లేకుండా నాణ్యమైన వడ్లు తీసుకురావాలి**

**కొనుగోలు ప్రక్రియ యుద్ధప్రాతిపదికన చేపట్టాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో మే10 జనంసాక్షి**

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.ఆదివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సివిల్ సప్లై అధికారి, వ్యవసాయ, కోపరేటివ్, తహసీల్దార్లు, మిల్లర్లు, ఐ. కె.పి. సహకార సంఘాల వద్దు కొనుగోలు కేంద్రాల సభ్యులతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించి వరి కొనులు ప్రక్రియను సమీక్షించారు. రైస్ మిల్లులో ధాన్యం త్వరగా దించుకోకుండా రోజుల తరబడి లారీలు ఆగిపోవడం, కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడం పై వివరాలు అడిగారు. లారీల్లో తెచ్చిన వడ్లు నాణ్యత లేవని, తాలు, చెత్త ఎక్కువగా ఉండటం వల్ల ఎఫ్.సి.ఐ కి నాణ్యమైన బియ్యం తిరిగి ఇవ్వడం సాధ్యం కాదని, అందుకే రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన వడ్లు ఇవ్వాల్సిందిగా కోరుచున్నట్లు మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.స్పందించిన కలెక్టర్ రైతులు సైతం సహకరించి తూర్పారబట్టిన వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని నాణ్యమైన వడ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేసి డబ్బులు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి రబీ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, డి.సి.ఓ రాణి, తహసీల్దార్లు, మిల్లర్లు, ఐ.కే.పి, సహకార సంఘం కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

*కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయడంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మిల్లర్లు వచ్చిన లారీలను త్వరగా ఖాళీ చేసి పంపించాలని, రోజుల తరబడి మిల్లుల వద్ద ధాన్యం లారీలు పెట్టుకోవద్దని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన నిర్వహించాలని, అకాల వర్షాలు ఎప్పుడైనా వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.*



# కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన మంత్రి

**ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా చేపట్టాలి : మంత్రి వాకిటి శ్రీహరి**





# మాజీ మంత్రి లక్ష్మారెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గు చేటు

- ఎమ్మెల్యే విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- రైతుల గోస పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రెస్ మీట్ లో మండల బిఆర్ఎస్ నాయకులు



# డ్రైనేజి పనులు ప్రారంభం

**తూప్రాన్ మే 10 (జనం సాక్షి):** మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలనుండి సరైన మురుగు కాలువలు లేక నివాసాల నుండి వచ్చే నీరు రోడ్డుపై పారుతుండడం తో రాకపోకలు సాగించే ప్రజలు అవస్థలు పడేవారు. ఈ సమస్య పరిష్కారం కు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. సర్పంచ్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులతో కలిసి ఆదివారం పనులు ప్రారంభించారు. దీర్ఘకాలిక సమస్య పరిష్కారం చర్యలు చేపట్టడం తో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మహేష్ యాదవ్,వార్డు సభ్యులు నరహరి, భాస్కర్ గౌడ్ నాయకులు రమేష్, మల్లేష్, కాంతారావు, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ నిర్మాణానికి వర్చువల్ శంఖుస్థాపన

- జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి ప్రధాని మోదీ ప్రారంభం
- 3245 ఎకరాల్లో 2369 కోట్లతో అత్యాధునిక నిర్మాణం
- నిమ్జ్ ప్రాంతంలో జాతీయ పెట్టుబడుల కారిడార్ భాగం



**ఝరాసంగం, మే 10 (జనంసాక్షి):** జాతీయ పెట్టుబడులు, తయారీ మండలి పరిధిలోని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా జహీరాబాద్‌లో నిర్మాణం చేపట్టనున్న ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం వర్చువల్‌గా శంఖుస్థాపన చేశారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి ఌ అమలు ట్రస్ట్ మరియు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థలు సంయుక్తంగా 3245 ఎకరాల విస్తీర్ణంలో 2,369 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ స్మార్ట్ సిటీని నిర్మిస్తున్నాయి.

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని హెచ్ఐసీసీ ప్రాంగణం నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఝరాసంగం మండలం ఎల్గోయి, బర్దిపూర్ గ్రామాల సమీపంలోని నిమ్జ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై స్థానికులు, అధికారులు లైవ్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ ప్రత్యేకాధికారి విశాలాక్షి, ఆర్డీఓ దేవుజా, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ స్మార్ట్ సిటీ నిర్మాణం జహీరాబాద్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త చైతన్యం కలిగించి, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## కొండగట్టుకు తిమ్మాయిపల్లి హనుమాన్ స్వాముల పాదయాత్ర ప్రారంభించబడింది



**నంగునూరు, మే 10( జనం సాక్షి )** మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన 20 మంది హనుమాన్ మాలాధారణ స్వాములు శనివారం రాత్రి కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నెత్తిన ఇరుముడితో బయలుదేరిన స్వాములకు ,మిగతా స్వాములు కుటుంబ సభ్యు లు వీడ్కోలు పలికారు.కాగా మూడు రోజుల పాటు పాదయాత్రకు వెళ్లి హనుమాన్ జయంతి నాటికి కొండగట్టు చేరుకోఉన్నట్లు హనుమాన్ స్వాములు తెలిపారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక వేసవి శిబిరం




**నర్సాపూర్ మే 10 (జనం సాక్షి)** విద్యార్థులలో సృజనాత్మకత, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి నర్సాపూర్ పిఎంసి జడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు సామ్య నాయక్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మే 11 నుండి మే 25 వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసము పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస తరగతులు, మానసిక ప్రశాంతత కోసం యోగా ధ్యానము, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే క్రీడా కార్యక్రమాలు ఇండోర్ గేమ్స్, క్లాసికల్ డాన్స్, కంప్యూటర్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ చిత్రాలు బొమ్మలు గీయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వేలికి తీయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశము ఆయన అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 74 అడుగుల అంజన్న వార్షికోత్సవ పూజలు ప్రారంభించబడ్డాయి



**నంగునూరు మే 10 (జనం సాక్షి)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి ,కొనాయిపల్లి , కొండపాక మండలంలోని బందారం మూడు గ్రామాల శివారు సరిహద్దుల్లో చింతగుట్ట పై వెలసిన శ్రీ గరుడా ఆంజనేయ ఆలయంలో 74 అడుగుల ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు ఆదివారం రోజు ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా -రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో మొదటి రోజు గణపతి పూజ , పుణ్యా వచనం, నందిముఖం, ధ్వజరోహణం, యాగశాల ప్రవేశం, వాస్తు క్షేత్రపాలక సర్వతో బద్ర మండల ఈశాన్య నవగ్రహ స్థాపన ,అగ్ని ప్రతిష్ట పలు పూజా కార్యక్రమాలు పురోహితులు శ్రీ పాద శర్మ , వారి బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం తగదు

### వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, మే10 (జనం సాక్షి)** చిన్నకోడూరు మండలం కస్తూర్పల్లి గ్రామానికి చెందిన పరమాల మల్లేశం గ విద్యుత్ షాక్కు గురై దురదృష్టవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డిగారు వెంటనే వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యుల బాధను పంచుకుంటూ వారికి గుండె ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో తీవ్ర విద్యుత్ సమస్యలు కొనసాగుతున్నాయని, పలుమార్లు అధికారులకు తెలియజేసినా సరైన పరిష్కారం లభించలేదని వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి వివరించారు. విద్యుత్ వైర్ల సమస్యలు, లోపభూయిష్టమైన లైన్లు ప్రజలకు ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడే నిర్లక్ష్యాన్ని ఇకపై జరగకుండా , గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5,000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, "ప్రజల ప్రాణ భద్రత విషయంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి. గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలి" అని అన్నారు.

## మోడీ సభకు తరలిన పేట బిజెపి నాయకులు




**పెద్ద శంకరంపేట మే 10 (జనం సాక్షి)** హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద శంకరంపేట నుండి బిజెపి నాయకులు ఆదివారం ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు ధ్రువ. వెంకయ్య అంజయ్య మంగలి కృష్ణ సుకుమార్ శంకర్ రావు . ఆయా గ్రామాలనుండి బిజెపి కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

### మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి




**మెదక్ మే 10 ( జనం సాక్షి)** బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. మదర్స్ డే రోజున హైదరాబాద్‌కు వస్తున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై సమాధానం చెప్పాలని అన్నారు.మోడీ ప్రసంగం ప్రారంభించక ముందే బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని, లేనిపక్షంలో ప్రజలు ప్రధాని మాటలను పట్టించుకోరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రేవంత్ రెడ్డి హోంమంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఒక మైనర్ బాలిక ఎఫ్ఐఆర్ నమోదు కోసం గంటల తరబడి పోలీస్ స్టేషన్‌లో వేచి ఉండాల్సి రావడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనమన్నారు.మహిళా రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్‌లో గొప్పలు చెప్పుకున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో మాత్రం మౌనం వహిస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై ఆరోపణలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని అన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఉపయోగపడే ఒక్క మాట కూడా బండి సంజయ్ మాట్లాడలేదని, రేవంత్ రెడ్డి ఆయనను కాపాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణపై ప్రధాని మోదీకి ప్రేమ లేదని, విభజన హామీలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు.

## నరేంద్ర మోడీ బహిరంగ సభకు మెదక్ నుండి బిజెపి శ్రేణుల పయనం

### ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్



**మెదక్ మే 10 ( జనంసాక్షి )** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న భారత ప్రతినిధిగా.... ముందుకు తీసుకెళ్తున్న తరుణంలో. పశ్చిమ బెంగాల్లో అరాచక పాలనను అంతమొందించి... తెలంగాణకు తొలిసారి విచ్చేస్తున్న సందర్భంగా పలు అభివృద్ధి పనులకు రూపాయలు 7823 కోట్ల విలువ గల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, మరికొన్నిటిని జాతికి అంకితం చేస్తూ నేడు జహీరాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ కి 3175 కోట్ల విలువగల గుడేబేలేర్ నుండి మహబూబ్నగర్ జాతీయ రహదారి కాజీపేట పెద్దపల్లి బైపాస్ రోడ్లకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి 1243 కోట్ల తో కాజీపేట విజయవాడ మూడో లైన్ రైలు మార్గం పీఎం మిత్ర టెక్స్టైల్ పార్క్ నిర్మాణం పనుల కోసం తెలంగాణకు విచ్చేస్తున్న శుభ సందర్భంగా వారి బహిరంగ సభకు మెదక్ అసెంబ్లీ మరియు మెదక్ పట్టణం నుండి వందలాది వాహనాలు వేలాది కార్యకర్తలు స్వచందముగా బయలుదేరారు.. లిసబ్కా సాత్ సబ్కా వికాస్‌లి నినాదమే విధానం గా కుల మతాలకతీతంగా ప్రాంతాలకతీతంగా నరేంద్ర మోడీ గారు 140 కోట్ల భారతీయుల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు.. ఈ దేశ సమైక్యతకు స్ఫూర్తికి పెద్దపీట వేస్తూ తెలంగాణను సమగ్ర అభివృద్ధి కోసం దాదాపు 13 లక్షల కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు గడ్డం కాశీనాథ్ తెలిపారు...రాష్ట్రంలో జాతీయ రహదారులు విస్తరిస్తూ కొత్త రైల్వే లైన్ కోసం,రైల్వేస్టేషన్ల ఆధీకరణ ప్రతిష్టాత్మక చేపడుతున్నారు.. విద్యాసంస్థలు ఏర్పడడానికి వైద్యరంగంలో మౌలిక వసతులు పెంచి ఉద్యోగ సృష్టి ఉపాధి కల్పన సంక్షేమ పథకాల కోసం భారతీయ జనతా పార్టీ అనుక్షణం కంకణ బద్ధులై ఉంటుందనీ అన్నారు ...తెలంగాణ అభివృద్ధి పట్ల అమితమైన నిబద్ధత తో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు సముచిత స్థానాన్ని తెలంగాణకు ఇచ్చి ఈ రాష్ట్ర గౌరవాన్ని ముందుకు తీసుకెళ్తున్న తరుణంలో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వైపు వెళ్లడం జరుగుతుందనీ ఓబిసి మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ తెలిపారు... యువత బీజేపీ వైపు చూస్తున్నారు ...వారే ఈ దేశానికి పట్టుకొమ్మలు అన్నారు..కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ బిజెపి ఎండోమెంట్ కన్వీనర్ నల్లాల విజయ్ కలిపి నాగరాజు అల్లం మధు సీనియర్ నాయకులు వాణిజ్య కన్వీనర్ మద్దూరి బిక్షపతి పప్పా లక్ష్మణ్ విజయ్ పుల్లం చెరువు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## మోడీ సభకు తరలిన పేట బిజెపి నాయకులు



**పెద్ద శంకరంపేట మే 10 ( జనం సాక్షి )** హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద శంకరంపేట నుండి బిజెపి నాయకులు ఆదివారం ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు ధ్రువ. వెంకయ్య అంజయ్య మంగలి కృష్ణ సుకుమార్ శంకర్ రావు . ఆయా గ్రామాలనుండి బిజెపి కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు.

## జడ్పీలో శిక్షణ శిబిరం



**పాపన్నపేట, మే 10 (జనంసాక్షి) :** మండల కేంద్రం లోని పిఎం పాపన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 నుండి 25 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ వెల్లడించారు. 6 నుంచి 9 వ తరగతి చదివే ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ శిక్షణ శిబిరానికి పాఠశాల ఉపాధ్యాయులు భట్టు నాగరాజు ఇన్చార్జిగా వ్యవహరిస్తారన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా శిబిరం దోహదపడుతుందన్నారు. సంగీతం,యోగ,ఇండోర్ గేమ్స్లో శిక్షణ ఉంటుందని,విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

### గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు



**కొల్చారం, మే 10,(జనం సాక్షి):** కొల్చారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో సర్ధన మల్లమ్మ యాదగిరిలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆదివారం గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు గ్రామస్థులతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి, భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నాయకులు అంబాజీ రావ్, దత్తు రావ్,టేక్మాల్ మల్లప్ప, టేక్మాల్ సిద్దప్ప, రామయ్య, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి



**పుల్కల్, మే 10 ( జనం సాక్షి) :** మండల కేంద్రం పుల్కల్ లో గత రెండు రోజులుగా సంగమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మిశీచిన శివాలయంలో సంగమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆదివారం ఉత్సవాలు చివరి రోజు కావడంతో లింగ ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతి స్టాపన మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహించారు. ఉత్సవాల్లో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి శ్రీనివాసాచారి, మాజీ సర్పంచ్ శ్రావణ్,వార్డు సభ్యుడు అభిక్ గ్రామస్తులు పాల్గొన్నారు.



నర్వ మండల పరిధిలో గల సీపూర్ కల్వాల్ గ్రామాల మధ్యలో ఉన్న వాగుపై 6 కోట్ల 70 లక్షల రూపాయలతో మంజూరైనా వంతెన నిర్మాణా పనులను మధ్యాహ్నం రెండుగంటలకు మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించడం జరిగినది. అక్కడున్న కాంట్రాక్టర్ ని పిలిపించి పనుల వివరాలను తెలుసుకోవడం జరిగింది. ఆకస్మికంగా వానలు కురిసే అవకాశం ఉన్నదని పనులు వేగవంతంగా చేయాలనీ సిమెంట్ స్టీల్ విషయంలో నాణ్యత వాడాలని సూచించారు. ఈవంతెన నిర్మాణం వలన సీపూర్ గ్రామ ప్రజలకు వానాకాలంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొనడం జరిగినది.

నర్వ 10 మే (జనంసాక్షి)

## జనగణన సర్వేలో అపోహాలు అస్సలు నమ్మొద్దు

### తహసిల్దార్ యం.డి ఖాజా మొయినుద్దీన్



వీపనగండ్ల,మే 11 (జనం సాక్షి ) కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న 2027 జనగణన తొలి విడత కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానుందని,ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని మండల తహసీల్దార్ యం.డి.ఖాజా మైనుద్దీన్ ప్రజలను కోరారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు నిజమైన సమాచారం ఇవ్వడంతో పాటు అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు అందించే వివరాలను గోప్యంగా ఉంటాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అధికారులకు సహకరించి మండలంలో నిర్వహించే జనగణన సర్వే విజయవంతం చేయాలని అన్నారు.

## గుడేబల్లూర్‌లో పట్టపగలు చోరీ



**కృష్ణ, మే10 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో ఆదివారం పట్టపగలు చోరీ జరిగింది. కాతరి వారి ఇంట్లో అద్దెకు ఉండె కుర్వ నరసప్ప, యాజమానులు ఇంట్లో లేని సమయంలో మధ్యాహ్నం 1 గంటకు బిరువ తాళలు, పగల కొట్టి 1 లక్ష రూ, 2 కడెలు, 6 మాసలు టిక్ మణిలు ఎత్తుకెళ్లారు. చిన్న కుతురు లక్ష్మి చూసెసరికి దొంగలు బైక్ పై పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాతృ దినోత్సవ శుభాకాంక్షలు



**శ్రీరంగాపూర్ మే 10 జనం సాక్షి:** ఆదివారం రోజు న మాతృ దినోత్సవం. అమ్మ గురించి మాట్లాడడానికి నాకు మాటలు సరిపోవు. ఎందుకంటే అమ్మ ఒక భావన, ఒక అనుభూతి ఇవాళ మనం చదువుతున్న,జాబులో, వ్యాపారాలలో స్థిరపడిన్న వెనక 20 ఏళ్ల అమ్మ కష్టం ఉంది. ఎల్కేజీ నుంచి ఇంటర్ వరకు ప్రతి ఉదయం టిఫిన్ బాక్స్ సర్దింది అమ్మ. ప్రతి రాత్రి "చదువుకో నాన్న" అని లైట్ వేసింది అమ్మ. ఫీజులు కట్టడానికి తన గాజులు అమ్మిన అమ్మలు ఎందరోఫెయిల్ అయితే ఏం కాదు, మళ్ళీ రాయి" అని భుజం తట్టేది అమ్మ. మన మార్కుల కన్నా మన మనసు చూసేది అమ్మ ఒక్కతే అమ్మ ఇంట్లో ఉంటేనే అది ఇల్లు మనం ఫోన్‌లో గంటలు గడుపుతాం. రీల్స్ చూస్తాంకానీ అమ్మకు ఒక్క 5 నిమిషాలు ఫోన్ చేస్తామాఇవాళ నుంచి ఒక రూల్ పెట్టుకుందాం రోజుకి ఒక్కసారి అమ్మకు కాల్. "అమ్మా, భోజనం చేశావా?" అని అడగండి. ఆ ఒక్క ప్రశ్నకు అమ్మ కళ్ళలో నీళ్ళు వస్తాయి – ఆనందంతోమిత్రులారా, మనం సక్సెస్ అయ్యాక మొదట కళ్ళు చెమర్చేది అమ్మకే. మనం దెబ్బ తింటే మొదట ఏడ్చేది అమ్మనే డిగ్రీ సర్టిఫికెట్ కన్నా అమ్మ ఆశీర్వాదం గొప్పది. జాబ్ ఆఫర్ కన్నా అమ్మ చిరునవ్వు గొప్పదిఈ మాతృ దినోత్సవం రోజు ప్రామిస్ చేద్దాం –అమ్మను బాధపెట్టం. అమ్మ కలలను నిజం చేస్తాంఎందుకంటే అమ్మ రుణం తీర్చుకోలేం, కానీ అమ్మను గర్వపడేలా చేయగలం. కన్న తల్లికి, అందరి అమ్మలకు ఈ దేశమాతకు పాద నమస్కారం శతకోటి వందనాలు పలుసా శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు సాహితీ కళావతి వేదిక వనపర్తి జిల్లా తెలియజేశారు.

## ఛలో హైదరాబాద్
## మోడి వెంట జనం బాట



**మల్దకల్ మే 10(జనంసాక్షి)** మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలుడీకే అరుణమ్మ ఆదేశానుసారం జిల్లా ఇంచార్జ్ డీకే స్నిగ్ధ రెడ్డి సూచనల మేరకు ఆదివారం మల్దకల్ మండలం నుండి హైదరాబాద్ (పరేడ్ గ్రౌండ్)కుబిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. మూడో సారి ప్రధాన మంత్రి అయినా తరువాత తెలంగాణకు వచ్చి వివిధ ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసి అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభకు మల్దకల్ మండలం నుండి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు రెడ్డప్ప,కేకే రెడ్డి, వాసారెడ్డి,లోకరాజు, కుమ్మరిలక్ష్మీనారాయణ, తిమ్మప్ప,తిరుమలేష్, కిషోర్,కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డితో పాటు పలు గ్రామాలనుండి కార్యకర్తలు యువమోర్చ నాయకులు పెద్ద ఎత్తున ఛలో హైదారబాద్ పరేడ్ గ్రౌండ్ కు బయలుదేరారు.

## ప్రజాసేవ చేయడమే నా ధ్యేయం

### వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగీ కృష్ణ



**వెల్దుర్తి మే 10 జనం సాక్షి.** వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన కిషన్, పోచమ్మ దంపతుల కుమార్తె సౌందర్య వివాహానికి ఆదివారం రోజున సర్పంచ్ల ఫోరం అధక్షులు రంగీ కృష్ణ పుస్తె మట్టలను అందించడం జరిగింది. పేదింటి ఆడపడుచుల పెళ్ళిలకి పుస్తె మట్టలు అందించి మరోసారి తన దాతృ హృదయాన్ని చాటుకున్నాడు, పెళ్లి ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఈ సహాయం అందడంతో కుటుంబ సభ్యుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. రంగి కృష్ణ ఇప్పటివరకు సుమారు 20 మంది పేదింటి ఆడపడుచుల కుటుంబాలకు పుస్తె మట్టలు అందించడం జరిగిందని పుస్తమట్టిలే కాకుండా మండలంలో ఏ నిరుపేద కుటుంబం ఆపదలో ఉన్న నేనున్నానని ఆపన్న హస్తమ అందిస్తున్న కరుణామూర్తి అతను అని వెల్దుర్తి మండల ప్రజలు ఆయన సేవలను కొనియాడుతున్నారు. మండలంలో అతిపిన్న వయసులో సర్పంచ్ గా గెలుపొంది ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేస్తున్న ఘనుడు అతడు.

## కల్వకుర్తి నూతన ఎస్సైగా కురుమూర్తి బాధ్యతలు స్వీకరణ




**కల్వకుర్తిరూరల్,మే10(జనంసాక్షిన్యూస్):-** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కురుమూర్తి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.సందర్భంగా ఎస్సై కురుమూర్తిమాట్లాడుతూ,,కల్వకుర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని,అసాంఘిక కార్యక్రమాల వాటి పై దృష్టి సారిస్తామన్నారు. కల్వకుర్తిలో ఇది వరకు విధులు నిర్వహించిన ఎస్సై మాధవరెడ్డి వంగూరుపోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్ళారు.కల్వకుర్తి ఎస్ఐగా కురుమూర్తి బాధ్యతలు చేపట్టినందున పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు



**వీపనగండ్ల,మే 11 (జనం సాక్షి )** వీపనగండ్ల మండల కేంద్రం లో సిపిఎం పార్టీ నాయకులు కీర్తిశేషులు కామ్రేడ్ ఈశ్వరయ్య కుమారుడు భాను ప్రకాష్ రిసెప్షన్ వేడుకలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బాల్ రెడ్డి, బొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ మండ్ల కృష్ణయ్య,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి,ఆశన్న,బాల గౌడ్,ఆది,నవీన్,నక్కఅంజనేయులు,వెంకన్న గౌడ్ మాందాపురం నరసింహ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## డిగ్రీ కళాశాలలో ఎడ్యుకేషన్ వీక్ వేడుకలు

**మక్తల్, మే 10 (జనంసాక్షి)** 99 రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కళాశాల విద్య ఆద్వర్యంలో ఈ 11వతేది నుండి 17వ తేది వరకు ఎడ్యుకేషన్ వీక్ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల మక్తల్ లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈ . నారాయణ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఏడురోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిద అభివృద్ధి పనులకు శంకుస్తాపనలు, ప్రారంభోత్సవాలు, వివిద పరిశ్రమలలో యంఒయు లు, పీజీ లు చదివే విద్యార్థులకు ఫ్రీ కోచింగ్, యోగా, మెడిటేషన్ క్లాసులు ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులు, అద్యాపకులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలుపారు.

## రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్

### కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు పంతులు హరీష్ పటేల్




**కొల్చారం, మే 10,(జనం సాక్షి):** తెలంగాణలో కుటుంబ పాలనకు చమర గీతం పాడబోతుందని రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ అని కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు పంతులు హరీష్ పటేల్ అన్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన బిజెపి శ్రేణులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్వహిస్తున్న చలో పేరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు ఆదివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పంతులు హరీష్ పటేల్ మాట్లాడుతూ ముఖ్య అతిథిగా నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి కొల్చారం మండలం నుంచి పెద్ద ఎత్తున సభకు వివిధ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా బయలుదేరారని అన్నారు. తెలంగాణలో బిజెపి శకం ఆరంభించినట్లు ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణలో అభివృద్ధిని చేయించడానికి వచ్చాడని అన్నారు. గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ప్రకారం సర్పంచ్లకు తోడ్పాటు అందించి ఈ రోజుల్లో గ్రామ అభివృద్ధికి నరేంద్ర మోడీ సహకారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో ప్రతి మారుమూల పల్లెల్లో కూడా కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతో మాత్రమే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లె రవి కాంత్, ఉపాధ్యక్షులు వంజరి ఏగొండ, మండల కోశాధికారి శివలాల్, బిజెపి యువ నాయకులు వడ్ల భానుచందర్ బిజెపి నాయకులు గోపాల్ మాలవత్ అంజు నరేష్ యాదగిరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు



**మక్తల్, మే 10 (జనంసాక్షి)** ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం మూడోసారి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలకడంతో పాటు ఛలో పరేడ్ గ్రౌండ్ సభకు మక్తల్ నుండి భారీగా బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులలో చలో పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు తరలివెల్లగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి. బలరాం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కర్ని స్వామి, మక్తల్ అర్బన్ మండల అధ్యక్షులు బి. రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి బస్సు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అందులో ప్రధానంగా పాలమూరు పార్లమెంటు పరిధిలో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని అన్నారు. మహబూబ్‌నగర్ నుండి కర్ణాటక సరిహద్దు గుడెబల్లూరు వరకు నాలుగు లైన్ల 167 వ జాతీయ రహదారి విస్తరణ పనులకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి తెలంగాణకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలి వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుకన్య శేఖర్, కావలి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ప్రధాని సభకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు




**నారాయణపేట మే 10(జనం సాక్షి):** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు నారాయణపేట నుంచి బిజెపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.సభకు వెళ్లిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్,వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, కౌన్సిలరులు ఉన్నారు.

## ప్రధాని సభకు భారీగా తరలిన భాజపా నాయకులు



**మునిపల్లి , మే 10(జనం సాక్షి)** హైదరాబాదులోని గ్రౌండ్ మైదానంలో ఆదివారం జరిగిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభకు మునిపల్లి మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు మునిపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పడమటి నాగిశెట్టి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగిశెట్టి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 9500కోట్ల అభివృధి పనులకి శంకుస్థానప అదే విదంగా ఇప్పటికే కేంద్ర నిధులతో జరిగిన అభివృద్ధి పనులను ప్రధానమంత్రి ప్రారంభించడం జరుగుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రధానమంత్రి దిశ నిర్దేశం చేయనున్నారన్నారు. సభకు బయలుదేరిన వారిలొ మండల ఉపాధ్యకులు క్రిష్ణ మూర్తి,జైపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు ఉపేందర్ ,మండల బీజేపీ యువ మోర్చ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, బూత్ అధ్యక్షులు సాయి బాబా,ఉపేందర్ ,సతీష్,శంకర్, రవి, లింగనందు,కరుణాకర్,గురు ప్రసాద్ సంపత్,శివకుమార్,మహేష్ తదితరులు ఉన్నారు.

## ప్రధాని సభకు బీరంగూడ నుంచి భారీ జన సమీకరణ



**అమీన్పూర్ ,మే10(జనం సాక్షి)** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి బహిరంగ సభకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ నుంచి భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఉత్సాహంగా బయలుదేరారు. బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులు నినాదాలతో సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్యకర్తలు “జై శ్రీరామ్”, “భారత్ మాతాకీ జై”, “మోడీ.. మోడీ” నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి అపారమైన మద్దతు లభిస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, మే 10 (జనంసాక్షి):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, జడ్చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లో మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నివాసంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి వీరేష్ చేత కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బాలానగర్ బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్, జకినాల పల్లి సర్పంచ్, యువత అధ్యక్షులు శేఖర్ యాదవ్, మిడ్జిల్ యువత అధ్యక్షులు పట్నం బంగారు, వల్లూరు మాజీ ఎంపిటిసి రవి నాయక్, వల్లూరు మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ఉదండపూర్ పార్టీ అధ్యక్షులు శ్రీను, యువత మండల కార్యవర్గ సభ్యులు బొజ్జ మల్లేష్, శాంతి, నర్సింలు, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొని వీరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# అల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో మెదట్లో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం





**మెదక్ మున్సిపాలిటీ మే 10, ఆదివారం (జనం సాక్షి),** మెదక్ పట్టణంలోని ఆశూర్ ఖానా చమన్ మరియు రౌజతుల్ ఉలూమ్ మదర్సాలో ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ ఖైర్ సొసైటీ కార్యదర్శి మునీ ఎర్దన్ హాజరయ్యారు. మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కె. రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ డి. నరేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు మహ్మద్ మౌస్ ఖురేషీ, మహ్మద్ మన్సూర్ అహ్మద్ పాల్గొన్నారు. జమాతే ఇస్లామీ జిల్లా సహాయ నాం మీర్ జఫరుల్లా తాహిర్, మజ్లిసీ అధ్యక్షుడు సయ్యద్ ఇశ్రత్ అలీ (సఫీ), మస్జిద్ వలీషా ట్రస్టీ మహ్మద్ ముజీబుద్దీన్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఉమర్ మొహియుద్దీన్, మౌలానా మీర్ ఆబిద్ అలీ నద్వీ, మహ్మద్ యూనుస్, సయ్యద్ సాదత్ హుస్సేన్ జకీ తదితర ప్రముఖులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి ఖిద్మత్ మ్యాక్స్ మెదక్ డైరెక్టర్ సయ్యద్ అజీజ్ అహ్మద్ వ్యవహార నిర్వహణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు నేటి కాలంలో కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోని యువత భవిష్యత్తులో వెనుకబడిపోతారని పేర్కొన్నారు అల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో కంప్యూటర్ మరియు టైలరింగ్ శిక్షణ కేంద్రాల ద్వారా దాదాపు 50 వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. మెదక్ పట్టణంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలికలకు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, బాలురకు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు శిక్షణ సమయం నిర్ణయించారు. కేవలం 200 ఫీజుతో నమోదు చేసుకోవచ్చని, కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్ కూడా అందజేస్తామని తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత స్వయం ఉపాధి కోసం ఖిద్మత్ మ్యాక్స్ మెదక్ ద్వారా వ్యాపార రుణాలు కూడా పొందవచ్చని వెల్లడించారు. చివరగా సయ్యద్ అజీజ్ అహ్మద్ అల్ ఖైర్ సొసైటీ హైదరాబాద్ ప్రతినిధులు, సహాయకులు మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

## సీఐ రామ్ లాల్



**మక్తల్, మే 10 (జనంసాక్షి)** ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది యువత తక్కువ సమయంలో సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశించి క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారని మక్తల్ సీఐ రామ్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఇలాంటి బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా నష్టపోయి, జీవితాలు నాశనం చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో తీవ్ర నిరాశకు గురై తీవ్రమైన నిర్ణయాలకు దారి తీసే ప్రమాదం కూడా ఉందని, దీంతో కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్స్ చట్టరీత్యా నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. అలాగే బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఈ మాయలో పడకుండా జాగ్రత్తపడాలని, తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సీఐ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, వారి రోజువారీ కార్యకలాపాలను గమనించాలని సూచించారు. మ్యాచ్ల సమయంలో పిల్లల్లో ఏవైనా అనుమానాస్పద మార్పులు గమనిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఘనంగా జననేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఉర్కొండ మే 10, ( జనం సాక్షి ) ;** మండల పరిధిలోనీ గ్రామాల్లో ఏక్కడ ఏ ఆపదొచ్చిన నేనున్నానని భరోసానిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానుల ఆధ్వర్యంలో మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉర్కొండపేట గ్రామంలోని శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై భారీ గజమాలతో సన్మానించారు. మండల బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీరుపేదలకు వృద్ధులకు,అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ లో నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ మోర్చల నాయకులు, అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్కు తరలిన బిజెపి నాయకులు

**ఇటిక్యాల,మే 10(జనం సాక్షి):** ఇటిక్యాల మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి బిజెపి నాయకులు ఆదివారం హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన బిజెపి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఇటిక్యాల మండల బిజెపి అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో ఇటిక్యాల రైల్వే స్టేషన్ నుంచి రైలులో, ప్రత్యేక వాహనాల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లారు. కేంద్ర సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వానికి అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భారత మాతాకీ జై, జై బిజెపి, జై తెలంగాణ అనే నినాదాలతో కార్యకర్తలు నాయకులు హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రఘు, కాశన్న, లింగన్న, చిన్న పరమేష్ తదితరులు హైదరాబాదుకు వెళ్లారు.

# వేసవిశిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోండి

## జిహెచ్ఎం జి.సురేష్



**మల్దకల్ మే 10(జనంసాక్షి);** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరంఏర్పాటు చేస్తున్నట్లు జిహెచ్ఎం సురేష్ తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ లో 6 వ తరగతి నుండి 9 వతరగతి వరకు చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడానికి అర్హులు,ఈ సమ్మర్ క్యాంప్ లో 100 మంది విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం కలదు.ఇందులో చిత్రలేఖనం, సంగీతం,నృత్యం,యోగా, కరాటే,కంప్యూటర్ శిక్షణ, పర్సనాలిటీ డెవలప్మెంట్, సైన్స్ ప్రయోగాలు,క్విజ్ మొదలైన అంశాలు ఉంటాయి.సమ్మర్ క్యాంప్ లో పాల్గొనే విద్యార్థులకు ప్రతి రోజు స్నాక్స్ అందజేస్తారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక అవగాహన మొదలైన లక్షణాలు పెంపొందించడానికి ఈ సమ్మర్ క్యాంప్ దోహదపడుతుంది.ప్రవేశం పొందడానికి పీఎం శ్రీ మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని పాఠశాల జిహెచ్ఎం సురేష్ కోరారు.ఈ ప్రవేశం పొందడానికి విద్యార్థి పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రాగలరు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు. ఉంటుందనిజిహెచ్ఎం సురేష్ తెలిపారు.

## కొనుగోలు సరళి పై ఆరా

# మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



**పాపన్నపేట, మే 10 (జనంసాక్షి) :** ఇటీవల మెదక్ జిల్లా ప్రభుత్వ పాలన యంత్రాంగం తీరుపై అగ్రహించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు క్షేత్ర స్థాయి లోకి వెళ్లి ధాన్యం కొనుగోలు సరళి పై ఆరా తీస్తున్నారు. ఈ ప్రక్రియలో జాప్యం,సమస్యలను రైతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఆదివారం పాపన్నపేట లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,ధాన్యం నిల్వలను పరిశీలించారు. తరుగు ఎక్కువగా తీసుకుంటున్నారని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో,నిర్వాహకులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

## టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ మే 10 ( జనంసాక్షి ) :** గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాల్లోని ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడమే తన లక్ష్యమని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ. 1.50 లక్షలు వెచ్చించి కొత్తగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామానికి శుద్ధ నీటిని అందించడంలో భాగంగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇచ్చి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే నీటి శుద్ధి కేంద్రాలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, దేవాలయాల పునర్నిర్మానాలు, ఉచిత విద్య, ఉచిత కోచింగ్ సెంటర్లు, నేత్ర శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మహిపాల్ నాయక్, గన్యా నాయక్, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, పంతుల నాయక్, వెంకట్ నాయక్ ,శ్రీరామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.